సంఘమిత్ర సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర , కె. కోటపాడ : విద్య వైద్య రంగాల్లో సంఘమిత్ర రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అందిస్తున్న సేవలు ఎనలేనివని ఆ సంస్థ గౌరవ అధ్యక్షులు చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు కేజీహెచ్ ప్రొఫెసర్ డాక్టర్ బండారు రామ చంద్రరావు అన్నారు. ఈ మండలం దాలివలస లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆ శిబిరంలో కేజీహెచ్ వైద్య బృందం, ఒమేగా క్యాన్సర్ ఆసుపత్రికి చెందిన వైద్యులు చికిత్సలు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ బండారు మాట్లాడుతూ.. గత ఎన్నో ఏళ్ల నుండి విశాఖ విజయనగరం జిల్లాల్లో ఉన్న మారుమూల గ్రామాల్లో ఉచిత వైద్య శిబి రాలఏర్పాటుతోపాటు, పేద మెరిట్ విద్యార్థులను ఉన్నత విద్యకు ప్రోత్సాహించడం, పాఠశాలల్లో విద్యా ర్థులకు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ఏర్పాటు చేస్తున్నామన్నారు. మారుమూల గ్రామా ల్లో ఉన్న పేద ప్రజలకు సెలవు దినాల్లో వైద్య సహాయం అందించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. అంతకుముందు దాలివలస పరిసర గ్రామాలకు చెందిన 120 మంది రోగులకు పరీ క్షల నిర్వ హించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఒమేగా ఆసుపత్రికి చెందిన డాక్టర్ చెన్న కేశవరెడ్డి క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వ హించారు. సొసైటీ కార్యదర్శి బొంతు మంగపతిరావు సొసైటీ సభ్యులు సూరెడ్డి బాబురావు మండల మురళీ కృష్ణ కిలపర్తి శ్రీనివాసరావు సూరెడ్డి శ్రీనివాసరావు బొడ్డు అప్పలనాయుడు బండారు రమణమూర్తి కె. అప్పలనాయుడు తదితరులు వైద్య శిబిరంలో సహాయ సహకారాలు అందించారు.

18 నుంచి నాగులపల్లిలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర-మునగపాక: మండలంలో నాగులాపల్లి గ్రామంలో ఈ నెల 18,19,20 తేదీల్లో రాష్ట్రస్థాయి స్త్రీలు, పురుషుల కబడ్డీ(చెడుగుడు) పోటీలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కబడ్డీ అసోషియేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి ఉరుకూటి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ మేరకు ఆదివారం నాగులాపల్లి గ్రామంలో నిర్వ హించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ జన్మదిన ఉత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే కప్ పేరుతో ఈ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో విశాఖపట్నం, విజయనగరం,అనకాపల్లి,తూర్పుగోదావిర,పశ్చిమగోదావరి, కృష్ణా,గుంటూరు, చిత్తూరు జిల్లాలకు చెందిన జట్లు పాల్గొంటాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్, జిల్లా కార్యదర్శి పి.కోటేశ్వరరావు,టెక్నికల్ కమిటీ సభ్యులు ఎం. గణపతిరావు, కోచ్ ఇ. శివ, పోటీల కన్వీనర్ కేఎస్వీ సత్యనారాయణ(పైసా మాస్టర్),మండల టీడీపీ నాయకులు దొడ్డి శ్రీనివాసరా వు,దాడి మునిలినాయుడు,మళ్ల రాజేష్,జనసేన మండల పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురామ్,టిడిపి నాయకులు శరగడం యోగినాగేశ్వరరావు,పాలమరశెట్టి నాగు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి సర్కారు పాలన

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ

విశాలాంధ్ర-మునగపాక: రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి సర్కారు పాలన సాగిస్తుందని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ అన్నారు. మేజర్ పంచాయతీ మునగపాకలో అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాలో నగదు జమ కావడంతో చెరుకు రైతులు ఆనందంతో సీఎం చంద్రబాబు చిత్రపటానికి ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లా డుతూ రైతులకు అన్ని విధాల తోడ్పాటు అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆయన అన్నారు. చెరుకు రైతుల జీవితాల్లో వెలుగులు నింపే చర్యగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రికి రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా నగదు నేరుగా రైతుల ఖాతాల్లో పడిందని ముఖ్యంగా పెట్టుబడి ఖర్చులకు ఇదొక పెద్ద ఊరటనిచ్చే సహాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్,యూనిట్ ఇన్చార్జి విల్లూరి నర్సింగరావు,టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ,మండల సోషల్ మీడియా అధ్యక్షుడు పెంటకోట శ్రీరామ మూర్తి,సూరిశెట్టి అప్పలనాయుడు,దాడి భీమునాయుడు,బుద్దా వెంకటి మరియు రైతులు పాల్గొన్నారు.

గురుకులాల్లో మిగిలి వున్న సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర- సబ్బవరం:ఉమ్మడి జిల్లాల్లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో 5వ మరియు 11వ తరగతిలలో ఎస్సీ కేటగిరీ లో మిగిలి ఉన్న సీట్లను ఆయా పాఠశాలలో స్పాట్ అడ్మిషన్ కల్పించడం జరుగు తుందని ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి ఎస్. రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థి, విద్యార్థులు ఏ గురుకులంలో అయితే ప్రవేశం కోరుచున్నారో ఆ గురుకులంలో సంప్రదించి స్పాట్ అడ్మిషన్ పొందవచ్చునని ఉమ్మడి జిల్లాల సమన్వయ అధికారి ఎస్.రామకృష్ణ తెలియజేశారు.

నేడు కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

అర్జీల ను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చు

జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

విశాలాంధ్ర బ్యూరో, అనకాపల్లి: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను (పి జి ఆర్ ఎస్) నేడు సోమవారం ఉదయం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమాన్ని సోమవారం ఉదయం కలెక్టరేట్ తో పాటు జిల్లాలో అన్ని మండల, మునిసిపల్, డివిజనల్ కార్యాలయాల్లోనూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఎవరైనా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కు అనివార్య కారణాలు వలన రాలేని వారు తమ అర్జీలను ఆన్ లైన్ ద్వారా meekosam. ap.gov.in అనే వెబ్సైట్ ద్వారా నమోదు చేసుకోవడానికి అవ కాశం కల్పించినట్లు ఆమె పేర్కొన్నారు. అర్జీదారుల అర్జీల సమాచారం కోసం 1100 (ఒకటి ఒకటి సున్నా సున్నా)కు కాల్ చేసి తమ అర్జీల సమాచారం తెలుసుకోవచ్చన్నారు. కావున అర్జీ దారులు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు .

అనకాపల్లిలో భారీ సిద్ధి వినాయక నమూనా ఆవిష్కరణ

హాజరైన ప్రముఖులు

విశాలాంధ్ర, అనకాపల్లి: ఈనెల 27న జరగనున్న వినాయక చవితి సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలలో ఎప్పుడు, ఎవ్వరు పెట్టలేని అతి భారీ సిద్ధి వినాయకుడిని అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో పెట్టి 27 రోజుల పాటు మహోత్సవాలు చేయడానికి ఐబివిట్ నెస్ అధినేత బుద్ధ భూలోక నాయుడు ఆధ్వర్యంలో డిజైన్ ఎథిక్స్ (ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ) అధినేత బి .భాను ప్రకాష్ సౌజన్యంతో విగ్రహ శిల్పి, ఉగాది పురస్కార్ అవార్డు గ్రహీత కామదేనువు ప్రసాద్ రూపొందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం విగ్రహ నమూనాను తెలుగుదేశం పార్టీ నాయకులు దాడి రత్నాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఆధ్యాత్మికతకు అనకాపల్లి చిరునామా అని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ లేనన్ని దేవాలయాలు అనకాపల్లిలోన ఎక్కువ ఉన్నాయని అన్నారు. కోర్కెలు తీర్చే కల్పవ ల్లిగా శ్రీ నూకాంబికమ్మవారు ప్రసిద్ధి గాంచారని ప్రభుత్వం కూడా అమ్మవారి పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించి గౌరవించిందని గుర్తు చేశారు. ఇంత విశిష్టత సంపాదించుకున్న అనకాపల్లి చరిత్రలో ఇప్పుడు ఏర్పాటు చేయబోయే అతి భారీ సిద్ధి వినాయక విగ్రహం చేరబోతుందని అన్నారు. భవిష్యత్తులో వినాయక విగ్రహం అంటే రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు అనకాపల్లి వైపే చూస్తారని జోష్యం చెప్పారు. బుద్ధ భూలోక నాయుడు మాట్లాడుతూ. అందరి సహకారంతో ఈ అతి భారీ సిద్ధి వినాయక విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని 27 రోజులపాటు జరిగే వినాయక మహోత్సవంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని సహకరించాలని కోరారు. ఇదిలా ఉండగా విగ్రహ నమూనాను మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, పట్టణ, ఇతర ప్రముఖులు పరిశీలించారు.

బల్క్ డ్రగ్స్ పార్క్ ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలి

విశాలాంధ్ర నక్కపల్లి : నక్కపల్లిలో ఏర్పాటు చేయతలపెట్టిన బల్క్ డ్రగ్స్ పార్క్ కొరకు ఆగష్టు ఆరొవ తేదీన నక్కపల్లి తహాశీల్దార్ కార్యాలయం వద్ద జరపతలపెట్టిన ప్రజాభిప్రాయ సేకరణ వెంటనే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పల రాజు, సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో ఈ ప్రాంతాన్ని డంపింగ్ యార్డ్ గా మార్చడమే అవుతుంది, ప్రభుత్వం తయారు చేసిన పర్యావ రణ ప్రభావిత నివేదిక పూర్తి అవాస్తవాలుతో కూడినదని రాష్ట్రంలో గల పర్యావ రణ వేత్తలు, మేధావులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికే ఆ అభ్యంతరాలు పై రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు, అనకాపల్లి జిల్లా కలెక్టర్ కు అభ్యంతరాలు తెలియజేశారని తెలిపా రు. అంతే కాకుండా ఈ ప్రాంత ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ప్రజలు మనోభావాలను, పర్యావరణాన్ని, ప్రజలు ఆరోగ్యాలను, మత్స్యకారుల జీవనోపాధిని దృష్టిలో పెట్టుకుని ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

పిల్లల్ని ఆకట్టుకునే విధంగా బోధన చెయ్యాలి

విశాలాంధ్ర. సబ్బవరం. తెలుగు బోధన సమయంలో పిల్లల్ని ఆకట్టు కొనే విధంగా పాటలు, కథలు మొదలైన ప్రక్రియ ద్వారా హృదయానికి హత్తుకు నేలా బోధించా లని, ట్రైనిం గ్‌లో నేర్చుకొన్న విషయా లని బోధనలో సమర్థవం తంగా వినియోగించుకోవాలని జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డా ఆర్ జయప్రకాష్ అన్నారు. స్థానిక దామోదరం సంజీవయ్య లా యూని వర్సి టీలో జరుగుతున్న మొదటి విడత ఇన్ సర్వీస్ ట్రైనింగ్ ము గింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నా రు.అంతకు ముందు జిల్లా-విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నా యుడు మాట్లాడుతు విద్యా ర్థులతో గౌరవంగా వ్యవహారించాలని లేకపోతే పిల్లలు డ్రాపౌట్ అయ్యే ప్రమాదం ఉందని, దానికి తానే ఉదాహారణ అవి మరియు జీవితాలను మలుపు తిప్పే మంచి ఉపాధ్యాయులను విద్యార్థులు చిర కాలం గుర్తుంచు కుంటారన్నారు. కనుక విద్యార్థులతో మంచిగా వ్యవహారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ అబ్జర్వర్ డా. శేషగిరి, సబ్బవరం ఎంఈఓ 2 రవీంద్ర బాబు, జీసీడీ ఏ.ఎస్. డి.జెమినా, ఏ.ఎం.ఓ కెజియో,ఆర్పిలు పాల్గొన్నారు.

గజపతినగరంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - చోడవరం : ఆగష్టు 03, మండలంలోని గజపతినగరం గ్రామంలో గవర్నమెంట్ స్కూల్ వద్ద, జిల్లా అంద త్వ నివారణ సంస్థ అనకాపల్లి వారి సౌజన్య తో, కాళ్ళ జగ్గారావు డా. పవిత్రాన్ జ్ఞాపకార్థంగా వారి కుటుంబం సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 70 మంది కంటి రోగులకు పరీక్షలు చేయగా 23 మందిని కంటి ఆపరే షన్ ఎంపిక చేసి, శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. కంటి నరాలు చికిత్స కోసం 1, కంటి పై పొర చికిత్స కోసం 1,కంటి నీటి కాసుల చికిత్స కోసం 1,కంటి రెప్పల చికిత్స కోసం 1,మరియు చిన్నపిల్లల కంటి చికిత్స కోసం 1, వీరిని ప్రత్యేకంగా ఉన్న స్పెషల్లిస్టులు (ప్రముఖ డాక్టర్లు)చే ఆసుపత్రిలో చికిత్స చేయు టకు ఈ శిబిరం నుండి శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి రెఫెర్ చేశా రు. ఈ కార్యక్రమంలో కాళ్ళ క్రిష్ణ కుటుంబ సభ్యులు, శంకర్ ఫౌండేషన్ ఆప్తలమిక్ ఆఫీసర్ దేవి, శంకర్ ఫౌండేషన్ క్యాంపు మేనేజర్ ఎం.అరుణ్‌కుమార్, నర్సింగ్‌స్టాఫ్ అనిత,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గంలో జనసేన కార్యాలయం ఏర్పాటు ఆనందదాయకం

- నూతన నాయకత్వానికి ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి
- కష్టాన్ని ఇష్టంగా చేసుకొని పని చేస్తేనే పార్టీలో గుర్తింపు
- అప్పన దొరబాబు ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం జగమెరిగిన సత్యం
- జిల్లా పార్టీ అధ్యక్షులు, పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు

విశాలాంధ్ర, నర్సీపట్నం : నర్సీపట్నంలో ఇప్పటి వరకు ఉన్న నాయకత్వం వేరు, ఇప్పటినుంచి జరుగుతున్న నాయకత్వం వేరని, నూతన నాయకత్వం ఎవరు వచ్చినా ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని, పార్టీ పటిష్టత కోసం పని చేసే వారికి ప్రత్యేకమైన గుర్తింపు, ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు హితవు పలికారు. నర్సీపట్నం మున్సిపాలి టీలో జోగినాధుని పాలెంలో జనసేన అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ కార్యాలయం అంగరంగ వైభవంగా ప్రారంభ మహోత్సవం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెందుర్తి శాసనసభ్యులు, ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు హాజ రయ్యారు. విశిష్ట అతిధులు గా ఎలమంచిలి ఎమ్మెల్యే సుందంాపు విజయకుమార్, చోడవరం నియోజకవర్గ ఇంచార్జ్ పి వి ఎస్ ఎన్ రాజు హాజరయ్యారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు అప్పన ఎన్ ఎస్ ఏ జి దొరబాబు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రూరల్ జిల్లా పార్టీ అధ్యక్షులు రమేష్ బాబు మాట్లాడుతూ పార్టీలో నూతన ఉత్తేజానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. పార్టీ కోసం కష్టాన్ని ఇష్టంగా చేసుకొని పని చేసే వారికి ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుం దన్నారు. పార్టీ ఆవిర్భవించిన దశాబ్ద కాలంలో నర్సీపట్నంలో జనసేన పార్టీ కార్యాలయం రావడం సంతోషదాయకమ న్నారు. రెం డు వర్గాల నాయకులను కలిపి కార్యాలయం ఏర్పాటు చేసినందుకు దొరబాబును ప్రత్యేకంగా అభినందించారు. ఇది ఒక కార్యాలయం మాత్రమే కాదని ప్రజలకు సేవ చేసే ప్రజా దర్బార్ గా ప్రతి ఒక్కరు భావించాలన్నారు. రానున్న రోజుల్లో నర్సీపట్నంలో పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు నియోజకవర్గ స్థాయిలో పని చేయాలన్నారు. తాను ఎవరికీ వ్యతిరేకిని కాదని పార్టీ కోసం ఎవరు మంచి చేస్తున్నారో, ఎవరు వ్యతిరేకంగా పనిచేస్తున్నారో వారి కోసం అధిష్టానానికి తెలి యజేసే వారిదిగా ఉంటానన్నారు.. రూరల్ జిల్లా అధ్యక్షుడిగా ఎప్పటికప్పుడు ప్రతి నియోజకవర్గంలోనూ తన పరిశీలన ఉంటుం దన్నారు. స్థానిక ఎన్నికల్లో పోటీ పడాలంటే గ్రామ,వార్డు స్థాయిలలో పార్టీ బలోపేతం కావాలన్నారు. అయ్యన్నపాత్రుడి విజయంలో జనసే న పార్టీ కృషి అధికంగా ఉందన్నారు. పవన్ కళ్యాణ్ ను ఎంత అనగదొక్కాలని చూస్తే అంత ఎత్తుకు ఎదిగారన్నారు. ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చెప్పిందే శిరోధర్యమని ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నాక పవన్ కళ్యాణ్ ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కా ర్యక్రమాలు నిర్వహించారని, స్థానిక సంస్థల ఎన్నికలలో జనసేన విజయడంకా మోగించడం ఖాయమని జోష్యం చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు అడుక్కోకూడదని ఈ పంచాయతీ, ఈ వార్డు మాకు కావాలని అడగగలిగే స్థాయిలో నాయకత్వం ఉండాలన్నారు. నియోజకవర్గంలో జనసేన కార్యకర్తల సంఖ్య పెరిగే విధంగా, పార్టీ అధినేత ఉన్నత శిఖరాలకు చేరుకునే విధంగా పార్టీ కార్యకలాపాలు ఉంటాయన్నారు. చోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ పి వి ఎస్ ఎన్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ బా ధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ప్రజలకు సేవ చేసే విధంగానే పరిపాలన చేస్తున్నారని జనసేన తరపు నుంచి గెలిచిన నాయ కులం దరూ కూడా ఉప ముఖ్యమంత్రి అడుగుజాడలలోనే నడుస్తూ న్నార ని, అవినీతికి అక్రమాలకు తావు లేకుండా పాలన చేయడం జనసేన పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. రానున్న రోజుల్లో ప్రతి నియో జకవర్గంలో జనసేన పార్టీ జెండా ఎగరడం తధ్యమన్నారు. సమావే శంలో ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ తమ్మి రాజ్యలక్ష్మి, తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య పట్టణ ప్రధాన కార్యదర్శి అద్దేపల్లి గణేష్, జనసేన నాయకులు మారిసెట్టి రాజా, వీర మహిళలు కళా వతి,మంగ, నాలుగు మండలాల నుంచి జనసేన నాయకులు జన సైనికులు వీర మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నీటి తీరువా వసూలు వెంటనే నిలుపుదల చేయాలి

- మండల ఉపాధ్యక్షులు కాండ్రేగుల రాము డిమాండ్

విశాలాంధ్ర-మునగపాక: మండలంలో తోటాడ పంచాయతీలో జరిగిన రైతు సంఘం సమావేశంలో రైతు సంఘం మండల ఉపాధ్య క్షులు కాండ్రేగుల రాము మాట్లాడుతూ నీటి తీరువా వసూళ్లను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి నీరు పంట కాలముల ద్వారా పారడం లేదని చెరువుల్లోను గడ్డల్లోనూ నీరు నిలవలేదని రైతులకు నీరేపారులేనిది నీటి తీరువ వసూలు ఏమిటని ఆయన ప్రశ్నించారు. రెవెన్యూ అధికారులు వ్యవసాయానికి నీటి తీరువా కట్టాలని డిమాండ్ నోటీస్ జారీ చేయడం దుర్మార్గమ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నీటి తీరువ వసూళ్లను నిలుపుదల చేయాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారా యణ ,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆళ్ల మహేశ్వరరావు, సిఐటి యు నాయకులు పెంటకోట జోగినాయుడు తదితరులు పాల్గొ న్నారు.

మండల తెలుగు యువత అధ్యక్షుడిగా శివరామకృష్ణ రాజు

విశాలాంధ్ర నక్కపల్లి తెలుగుదేశం పార్టీ మం డల తెలుగు యువత అధ్యక్షుడిగా వేంపాడు గ్రామానికి చెందిన కమ్మెల శివరామ కృష్ణ రాజును రాష్ట్ర హోం మంత్రి వంగల పూడి అనిత పార్టీ ఆదేశాల మేరకు నియమించారు. ఈసం దర్భంగా తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మా ట్లాడుతూ జరి గిన ఎన్నికలలో శివరా మకృష్ణ రాజు కష్టపడి టిడిపి పార్టీ విజయానికి కృషి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ రాజు మాట్లాడుతూ తెలుగు యువత మండల పార్టీ అధ్యక్షుడుగా నియమించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

తుఫాన్ షెల్టర్‌ను గ్రామస్తులు స్వచ్ఛందంగా కూల్చివేత

విశాలాంధ్ర-పాయకరావుపేట. మండలంలోని కుమారపురం శివారు రత్నయ్యంపేటలోని శిథిలమైన తుఫాన్ షెల్టర్‌ను గ్రామస్తులు స్వచ్ఛం దంగా తొలగిస్తున్నారు. తుఫాన్ షెల్టర్ దశా బ్దాల క్రితం శిథిలమై పోయింది. అయితే శిథిల మైన తు ఫాన్ షెల్టర్‌ను తొలగించేందుకు అధి కారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ప్రమా దాలు జరిగే అవకాశం ఉన్న శిథిలమైన తుఫాన్ షెల్టర్‌ను తొలగించాలని స్థానికులు పలు పర్యాయాలు అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయింది. ప్రభుత్వ పాఠశాల పక్కనే శిథిలమైన తుఫాన్ షెల్టర్ ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భావించిన స్థానికులు శిథిలమైన తుఫాన్ షెల్టర్‌ను స్వచ్ఛందంగా కూల్చి వేసేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే కొంత భాగాన్ని కూల్చి వేయగా, పక్కనే ఉన్న పాఠశాల నిర్మాణం అడ్డు రావడంతో కూల్చి వేసే ప్రక్రియను నిలుపుదల చేశారు. పాఠశాలలో విద్యార్థులు లేని సమయంలో, పాఠశాల భవనానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా తొలగించాలని గ్రామస్తులు నిర్ణయించుకున్నారు. అలాగే మండలం లోని వెంకటనగరం, రాజానగరం, గజపతి నగరం గ్రామాలలో పాఠశాల ను ఆనుకొని ఉన్న శిథిలమైన తుఫాన్ షెల్టర్లు ఉన్నాయి. వీటిని తొలగించాలని ఆయా గ్రామస్తులు అధికారులకు పలు పర్యా యాలు ఫిర్యాదు చేశారు. శిథిలమైన తుఫాన్ షెల్టర్లను తొలగించాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.

స్పీడ్ పోస్టులో రిజిస్టర్డ్ పోస్టుల విలీనం

విశాలాంధ్ర - చోడవరం తంతి తపాల శాఖ లో బ్రిటిష్ కాలం నుండి అమల్లో ఉన్న రిజిస్టర్డ్ పోస్టు విధానాన్ని స్పీడ్ పోస్టులో విలీనం చేయబోతోందని అధికార వర్గాల బోగట్టా. ఈ విధానం సెప్టెంబరు ఒకటి నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి రానుంది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వినియోగదారులకు అత్యంత వేగవంతమైన, మెరుగైన సేవల్ని అం దించడం, ట్రాకింగ్ విధానాన్ని సులభతరం చేయడం, అన్ని సేవలను ఒకే గొడుగు కిందకు తీసుకు రావాలని తపాలా శాఖ నిర్ణయించింది. ఆమేరకు దేశవ్యాప్తంగా అన్ని సర్కిళ్ల పరిధిలోని మెయిల్ ఆపరేషన్ డివిజన్ల కు ఆదేశాలు అందినట్లు తపాల శాఖ అధికారులు తెలిపారు